సాక్షి
వైఎస్సార్ జిల్లా

శనివారం । 3 । ఫిబ్రవరి । 2024



శాంతి భద్రతల పరిరక్షణకు కృషి

జిల్లా అదనపు ఎస్పీగా లోసారి సుధాకర్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. శాంతిభద్రతల పరిరక్షణలో తన వంతు కృషి చేస్తానని తెలిపారు. -8లో



అనుమానం పెను భూతమై..

కాపురంలో కలహాలు ఓ కుటుంబంలోని భర్త, కుమార్తె, భార్య ప్రాణాలమీదికి తీసుకొచ్చాయి. ఈ సంఘటన కడపలోని బెల్లం మండివీధిలో చోటుచేసుకుంది. -8లో

గరిష్టం/కనిష్టం
34.7/23.3

వాతావరణం

జిల్లాలో శుక్రవారం 23.3 – 34.7 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. గంటకు 5.5 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచాయి.
- కడప అగ్రికల్చర్

న్యూస్‌రీల్

93.94 శాతం పింఛన్ల పంపిణీ



కడప ఎన్జీఓ కాలనీలో నజీరున్నీసాకు వృద్ధాప్య పింఛన్‌ను అందజేస్తున్న వలంటీర్ లలిత

కడప రూరల్: జిల్లా వ్యాప్తంగా వైఎస్సార్ పింఛన్ కానుక కింద పింఛన్ల పంపిణీ ప్రక్రియ వేగంగా జరుగుతోంది. రెండో రోజైన శుక్రవారం మొత్తం 2,68,881 పింఛన్లకు సాయంత్రం 6.25 గంటల సమయానికి 2,52,585 పింఛన్లను పంపిణీ చేశారు. దీంతో 93.94 శాతం నమోదైంది. వలంటీర్ల ద్వారా ఇంటింటికీ పింఛన్లను పంపిణీ చేయడం పట్ల అవ్వాతాతలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

ప్రశాంతంగా కౌన్సెలింగ్



స్టాఫ్ నర్స్ నియామకాలను చేపడుతున్న ఆర్డీ రత్నకుమారి

కడప రూరల్: వైద్య ఆరోగ్య శాఖ ప్రాంతీయ కార్యాలయం జోన్–4కు సంబంధించి శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ మీటింగ్ హాల్‌లో నిర్వహించిన కాంట్రాక్ట్ స్టాఫ్ నర్స్ నియామకాల కౌన్సెలింగ్ ప్రశాంతంగా జరిగింది.ఈ పోస్టులకు ఎంపికైన మొత్తం 67 మంది అభ్యర్థులకు కౌన్సెలింగ్‌కు 51 మంది హాజరయ్యారు. వారిని కడప, కర్నూలులోని క్యాన్సర్ ఆసుపత్రిలకు కేటాయించారు. ప్రభుత్వ నిబంధనలకు ప్రకారం కౌన్సెలింగ్‌ను చేపట్టినట్లు ఆ శాఖ రీజనల్ డైరెక్టర్ డాక్టర్ రత్నకుమారి తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ భక్తవత్సలం, సూపరిండెంట్ వెంకటసుబ్బమ్మ, సీనియర్ అసిస్టెంట్ అతావుల్లా, బత్తనయ్య, వనీష, రవి తదితరులు పాల్గొన్నారు.

జపాన్ ఇంటర్న్‌షిప్‌కు ఎంపిక



ఇంటర్న్‌షిప్‌కు వెళ్లిన మిట్స్ విద్యార్థులు

కురబలకోట: జపాన్‌లోని ఐజు యూనివర్సిటిలో ఇంటర్న్‌షిప్ చేయడానికి అంగళ్లులోని మిట్స్ ఇంజినీరింగ్ కళాశాల సీఎస్ఈ విభాగం విద్యార్థులు చరన్‌తేజ్, హరీష్‌కుమార్ రెడ్డి ఎంపికయ్యారు. ఈ విషయాన్ని ప్రిన్సిపాల్ యువరాజ్ తెలిపారు. మూడు నెలలపాటు వీరు ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, మెషిన్ లర్నింగ్‌పై పరిశోధనలు చేస్తారన్నారు.

రోల్ బ్యాక్!

- తిరిగి నందలూరులో రైల్వే రన్నింగ్‌రూం
- బడ్జెట్ పింక్ బుక్‌లో మంజూరు చేస్తూ ప్రకటన
- రూ.3.32 కోట్ల వ్యయంతో నిర్మాణం



రన్నింగ్‌రూంకు అనుకూలంగా భావిస్తున్న బ్రిటీషు కాలం నాటి లోకోఫోర్‌మెన్ కార్యాలయం ప్రాంతం



రాజంపేట: ఒకప్పుడు ఉమ్మడి వైఎస్సార్ జిల్లాలో రైల్వేపరంగా ప్రసిద్ధి చెందిన నందలూరు కేంద్రానికి వందపడకల రైల్వే రన్నింగ్‌రూం నిర్మాణం తరలిపోయిన నేపథ్యంలో తిరిగి అదే స్థానంలో రోల్‌బ్యాక్ రూపంలో న్యూ రన్నింగ్ రూంను రైల్వేశాఖ ఏర్పాటు చేయనుంది. ఈ మేరకు మధ్యంతర బడ్జెట్‌లో కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ విడుదల చేసిన బడ్జెట్ పింక్‌బుక్‌లో నందలూరు న్యూ రన్నింగ్ రూం నిర్మించనున్నట్లు వెల్లడించారు. ఇందుకోసం రూ.3.32 కోట్లు మంజూరు చేశారు. దీంతో నందలూరు ప్రాంతీయుల వాసులు ఆశలు మళ్లీ చిగురించాయి. బ్రిటీషుకాలం నుంచి జిల్లాలో ఎక్కడాలేని విధంగా నందలూరు రైల్వే కేంద్రంలో సమృద్ధిగా వనరులు ఉన్నాయి. రైల్వేపరంగా బ్రిటిష్ పాలకులు వినియోగించుకున్నప్పటికీ..ఇప్పటి డివిజన్ ఉన్నతాధికారులు శీతకన్ను వేసినా రైల్వేబోర్డు, రైల్వేమంత్రిత్వశాఖ నందలూరు ప్రాముఖ్యతను గుర్తించింది.

అటకెక్కిన వందపడకల రన్నింగ్‌రూం

2017లో నందలూరులో ఇండియన్ రైల్వేలో ఎక్కడా లేని విధంగా వందపడకల రన్నింగ్‌రూంకు రైల్వేశాఖ కసరత్తు చేసింది. సెంట్రలైజ్ ఏసీతో నిర్మించేందుకు శ్రీకారం చుట్టారు. అప్పట్లో ఉన్నతాధికారులు నందలూరులో పరిశీలించి వెళ్లారు. దాదాపు రూ.2 కోట్ల వ్యయంతో రైల్వే రన్నింగ్‌రూం నిర్మాణం చేపడుతున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. కొంతమంది రైల్వే అధికారులు ఉద్దేశపూర్వకంగా ఎర్రగుంట్లలో రన్నింగ్ రూంను ఏర్పాటుచేసే క్రమంలో ఈ నిర్మాణాన్ని అర్ధంతరంగా నిలిపివేశారు. ఎర్రగుంట్ల రైల్వే క్రూ సెంటర్ నిర్వహణ విఫలమైన సంగతి తెలిసిందే. అక్కడ విధులు చేయడానికి లోకో పైలెట్స్ 80శాతం మంది ప్రతికూలతను వ్యక్తంచేస్తున్నారు. ఇప్పుడు నందలూరు క్రూసెంటర్ ప్రాముఖ్యతను తెలుసుకున్న అధికారులు నాలుక కరుచుకుంటున్నారు.

- గతంలో వందపడకల ప్రతిపాదనను కొనసాగించేలా రైల్వే రన్నింగ్‌రూం నిర్మించాలనే డిమాండ్ రైల్వే వర్గాల నుంచి వినిపిస్తోంది. దీనివల్ల చెన్నై నుంచి ముంబై మధ్య నడిచే ఎక్స్‌ప్రెస్ రైళ్లు, వివిధ గూడ్స్‌రైళ్లకు సంబంధించిన డ్రైవర్లు, గార్డులు విధి నిర్వహణలో సేద తీరేందుకు దోహదపడుతుంది. ఈమార్గంలో నడిచే అన్ని ఎక్స్‌ప్రెస్ రైళ్ల స్టాపింగ్‌తో పాటు క్రూ సౌకర్యం కలుగుతుందని రైల్వేవర్గాలు భావిస్తున్నాయి. చెన్నై, రేణిగుంట, అటు గుంతకల్, గుత్తి, ఎర్రగుంట్ల, డోన్ తదితర ప్రాంతాల నుంచి వచ్చే రన్నింగ్‌స్టాఫ్‌కు నిబంధనల మేరకు రెస్ట్ లభిస్తుందని రైల్వే వర్గాలు చెబుతున్నాయి.
- బ్రిటీషు రైల్వేపాలకుల హయాంలో ఉన్న లోకోషెడ్ ఫోర్‌మెన్ కార్యాలయం, సమీప ప్రదేశం ఖాళీగా ఉంది. ఈ ప్రదేశం న్యూ రన్నింగ్‌రూంకు అనుకూలమని రైల్వే వర్గాలు భావిస్తున్నాయి. దగ్గరలో రైల్వే హాస్పిటల్, పాతరన్నింగ్ రూం ఉన్నాయి. అలాగే ప్లాట్‌ఫాం.. ఫుట్‌ఓవర్ బ్రిడ్జిని ఫోర్‌మెన్ కార్యాలయం వరకు పొడిగిస్తే నేరుగా లోకోపైలెట్స్, గార్డులు, అసిస్టెంట్ లోకోపైలెట్స్ రన్నింగ్‌క్రూ సెంటర్‌కు వెళ్లేందుకు అనుకూలంగా ఉంటుందని లోకోపైలెట్స్ అంటున్నారు. ఆ దిశగా రైల్వే ఇంజినీర్లు పరిశీలించాలని రైల్వేకార్మికసంఘాలు కోరుతున్నాయి.

ఫలించిన రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డి కృషి

నందలూరు రైల్వేకేంద్రంపై లోక్‌సభలో తొలిసారి గళం విప్పింది పీవీ మిథున్‌రెడ్డి అని చెబుతుంటారు. రైల్వేమంత్రిత్వశాఖ, రైల్వే బోర్డు చైర్మన్లను స్వయంగా కలిసి అనేక మార్లు నందలూరు రైల్వే ప్రాముఖ్యతను, ఇక్కడ రెడీమేడ్‌గా ఉన్న వనరుల గురించి వివరించారు.రన్నింగ్ స్టాఫ్ క్రూసెంటర్ బలోపేతం, వివిధ రైళ్లకు వాటరింగ్‌తోపాటు పలు విభాగాలను ఏర్పాటు చేసేందుకు అనుకూలంగా ఉందని తెలియజేస్తూ వచ్చారు. ఇక్కడ మంజూరైన వందపడకల రన్నింగ్‌రూం తరలిపోయిన స్థానంలో న్యూ రన్నింగ్ రూం మంజూరు కావడం వెనుక రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డి కృషి ఉందని నందలూరు వాసులు చెబుతున్నారు.

సంతోషంగా ఉంది



కేంద్రం విడుదల చేసిన మధ్యంతర బడ్జెట్‌లో నందలూరుకు రన్నింగ్‌రూం మంజూరు చేయడం సంతోషంగా ఉంది. రన్నింగ్‌స్టాఫ్ క్రూ సెంటర్ బలోపేతం కావడానికి రైల్వేబోర్డు గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడం శుభసూచకం. నందలూరు కోసం తన వంతు బాధ్యతగా ఎంపీ మిథున్‌రెడ్డి కృషి అభినందనీయమం. ఒకప్పుడు రైల్వేకార్మికులతో కళకళలాడిన పరిస్థితులు తిరిగి రావాలని ఎదురుచూస్తున్నాం.
–కమాల్‌బాషా, రిటైర్డ్ రైల్వే డ్రైవర్ , నందలూరు

ఘన చరిత్రను చేరిపేయలేరు



రైల్వేపరంగా నందలూరుకు ఘనచరిత్ర ఉంది. దీనిని ఎవరూ చెరిపివేయలేరు. లోకోషెడ్ ఎత్తేసిన తర్వాత నందలూరును ఏదో విధంగా నిర్వీర్యం చేయడానికి ప్రతిపాదనలు చేశారని ఆరోపణలు ఉన్నాయి. అయితే రైల్వేమంత్రిత్వ శాఖ, రైల్వేబోర్డు నందలూరు రైల్వే ప్రాముఖ్యతను గుర్తించి, తిరిగి న్యూ రన్నింగ్‌రూంను మంజూరు చేశారు. అలాగే నందలూరు రైల్వేకేంద్రం పూర్వవైభవంను సంతరించుకునేలా చర్యలు తీసుకోవాలి.
–జీవీ రమణయాదవ్, రైల్వే కార్మికకుటుంబం, గొల్లపల్లె, నందలూరు

పూర్వవైభవం కోసం ఎంపీ మిథున్‌రెడ్డి కృషి



నందలూరుకు పూర్వవైభవంగా కోసం రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డి కృషిచేస్తున్నారు. అనేక మార్లు రైల్వేబోర్డు, రైల్లే మంత్రిత్వశాఖలను సంప్రదిస్తూ దీని ప్రాముఖ్యతను తెలియచేస్తూ వచ్చారు. ఇప్పటికైనా రైల్వే మంత్రిత్వశాఖ నందలూరును గుర్తించింది. న్యూ రన్నింగ్‌రూంను మంజూరు చేసింది. రెండు దశాబ్దాల కిందట ఇక్కడ రైల్వే ప్రతామ్నాయ పరిశ్రమ ఏర్పాటు చేయాలని తాము చేసిన ఉద్యమం దేశరాజధానికి వెళ్లిందని గుర్తుచేశారు.
–ఆర్ముగం విశ్వనాథ్, రైల్వే ఉద్యమనేత, నందలూరు

ఇంటర్ ఎన్విరాన్‌మెంట్ విద్య పరీక్ష వాయిదా

కడప ఎడ్యుకేషన్: జిల్లావ్యాప్తంగా 3వ తేదీ శనివారం జరగాల్సిన ఇంటర్ ఎన్విరాన్‌మెంట్ విద్య పరీక్ష ఇంటర్ బోర్డు వాయిదా వేసింది. ఈ విషయాన్ని ఇంటర్ ఆర్ఐవో బండి వెంకటసుబ్బయ్య శుక్రవారం తెలిపారు. వాయిదా పడిన పరీక్షను ఈనెల 23వ తేదీన నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

నేడు, రేపు అంతర్జాతీయ బృందం పర్యటన

కడప అగ్రికల్చర్: ఏపీ ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయం పేరుతో రైతు సాధికార సంస్థ ద్వారా అమలవుతున్న ప్రకృతి వ్యవసాయ కార్యక్రమాలను పరిశీలించేందుకు అంతర్జాతీయ ప్రతినిధి బృందం ఈ నెల 3,4 తేదీల్లో జిల్లాలో పర్యటించనుంది. ఈ విషయాన్ని ప్రకృతి వ్యవసాయ సేద్యం డీపీఎం రామకృష్ణమరాజు శుక్రవారం తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో అటవీ, వ్యవసాయ పర్యావరణం, సుస్థిరాభివృద్ధి, జీవనోపాదుల పరిరక్షణ, పర్యావరణం, వాతావరణంలో మార్పు అనుసరణ, తీవ్రతను తగ్గించడం తదితర రంగాల్లో పనిచేసే జర్మన్ ప్రభుత్వ ప్రతినిధులు, బీఎంజెడ్, కెఎఫ్‌డబ్ల్యూ, జీఐజెడ్ సంస్థల ప్రతినిధులు పర్యటనలో పాల్గొంటారన్నారు. జర్మనీ కెంపెనీకి చెందిన సీనియర్ పాలసీ అడ్వైజర్ క్రిస్టోఫ్ వాచ్ స్టెబో, సీనియర్ పాలసీ అఫరర్ అలెగ్జాండర్ లింగెంతాల్ల,కెఎఫ్ డబ్ల్యూ కంట్రి మేనేజర్ జోష్కా, గ్రేవ్, సీనియర్ సెక్టార్ స్పెషలిస్టు సంగీత అగర్వాల్, ఎన్విరాన్‌మెంట్ క్లెమైట్, బయోడైవర్సీటీ విభాగం క్లస్టర్ కో ఆర్డినేటర్ మొహమ్మద్ ఎల్ ఖవాద్, జీఐజెడ్ న్యాచురల్ రిసోర్స్ మేనేజ్‌మెంట్, ఆగ్రోస్ ఎకాలజీ డైరెక్టర్ రాజీవ్ అహల్, ప్రాజెక్టు హెడ్ ఫర్ ఆగ్రో ఏకాలజీ ట్రాన్స్‌పార్మేషన్ ప్రాసెస్ యూటీ రిక్మాన్‌లు ఈ బృందంలో ఉంటారని తెలిపారు. 3వ తేదీ పులివెందులలోని ఇండో జర్మన్ గ్లోబల్ అకాడమి ఫర్ ఆగ్రో ఎకాలజీ రీసెర్చ్ అండ్ లెర్నింగ్ సెంటర్‌ను సందర్శిస్తారన్నారు. 4న అకాడమి కార్యాలయ సముదాయాన్ని పరిశీలి స్తారన్నారు. ఈ సందర్భంగా విదేశీ ప్రతినిధి బృందం క్యాంపస్‌లో లక్ష మొక్కలను నాటుతారని తెలిపారు.

ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించాలి



మాట్లాడుతున్న జేసీ

కడప సెవెన్‌రోడ్స్: జిల్లాలో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలను ప్రశాంతంగా జరిగేలా చూడాలని జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇంటర్మీడియట్ పబ్లిక్ థియరీ పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై శుక్రవారం కలెక్టరేట్‌లో కడప నగర కమిషనర్ ప్రవీణ్ చంద్, డీఆర్వో గంగాధర్ గౌడ్, సంబంధిత శాఖల అధికారులతో నిర్వహించిన సమావేశంలో జేసీ మాట్లాడారు. ఇంటర్మీడియట్ బోర్డు నిర్ణయించిన షెడ్యూలు ప్రకారం మొదటి, ద్వితీయ సంవత్సరం కోర్సులకు సంబంధించి మార్చి 1వ తేదీ నుంచి 20 వరకు పబ్లిక్ థియరీ పరీక్షలు జరుగుతాయన్నారు. ఆయా తేదీల్లో ఉదయం 9 నుంచి 12 వరకు పరీక్షలను నిర్వహించనున్నట్లు చెప్పారు. జిల్లాలో మొత్తం 69 కేంద్రాల్లో పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లను చేసినట్లు తెలిపారు. ఆయా కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలనీ పోలీస్, రెవిన్యూ అధికారులకు సూచించారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద తాగు నీటిని ఏర్పాటు చేయాలని మున్సిపల్ అధికారులకు, అత్యవసర మందులతో పాటు ఓఆర్ఎస్ ప్యాకెట్లను సిద్ధంగా ఉంచుకుని ప్రథమ చికిత్సా కేంద్రాలను ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు సూచించారు. పరీక్ష ప్రారంభానికి అర్ధ గంట ముందు నుండి పరీక్ష పూర్తయ్యే వరకు విద్యుత్ నిరంతరాయంగా సరఫరా చేయాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. పరీక్ష సమయాల్లో విద్యార్థులకు రవాణా వ్యవస్థ అనుకూలంగా ఉండేలా ఉదయం 6 నుండి 8 గంటల మధ్యలో బస్సులను అన్ని రూట్లలో నడపాలని, పరీక్ష పూర్తి అయ్యాక కూడా బస్సు సౌకర్యం ఉండేలా చూడాలని ఆర్టీసీ అధికారులకు ఆదేశించారు. ఆర్ఐఓ వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ ఈ పరీక్షల కోసం మూడు ఫ్లెయింగ్ స్క్వాడ్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో డీఈవో రాఘవ రెడ్డి, పోలీస్, ఏపీఎస్ ఆర్.టి.సి, విద్యుత్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పకడ్బందీగా టెన్త్ పరీక్షలు

మార్చి 18 నుంచి 30వ తేదీ వరకు జిల్లాలోని 153 కేంద్రాల్లో టెన్త్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జేసీ అన్నారు. జిల్లాలో 27,858 మంది విద్యార్థులు పబ్లిక్ పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు.

దివ్యాంగుల క్రికెట్ జట్టుకు ఎంపిక



కట్టా సుబ్బయ్య

లక్కిరెడ్డిపల్లి: రాజస్థాన్‌లో ఈనెల 10 నుంచి 11వ తేదీ వరకు జరిగే దివ్యాంగుల నేషనల్ డిసేబుల్ క్రికెట్‌కు లక్కిరెడ్డిపల్లెకు చెందిన దివ్యాంగుడు కట్టా సుబ్బయ్య ఎంపికయ్యాడు. ఈ విషయాన్ని ఇండియన్ కెప్టెన్ వసంత్ కుమార్ తెలియజేశారని సుబ్బయ్య చెప్పారు. ఏడాది క్రితం కడపలో జరిగిన జిల్లా దివ్యాంగుల క్రికెట్ పోటీలకు కట్టా సుబ్బయ్య ఎంపికయ్యారు. అనంతరం ఆగస్టులో రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలు విశాఖపట్నంలో జరిగాయి. ఇందులో బౌలింగ్, బ్యాటింగ్‌లో సుబ్బయ్య రాణించి నేషనల్ క్రికెట్‌కు ఎంపికయ్యారు. ఈనెల 10,11వ తేదీల్లో రాజస్థాన్‌లో జరిగే పోటీల్లో పాల్గొనాలని వసంత్ నుంచి సమాచారం అందిందని సుబ్బయ్య తెలిపారు.

650 మందికి సెల్‌ఫోన్లు అప్పగింత



సెల్‌ఫోన్‌ను బాధితుడికి అప్పగిస్తున్న జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్

జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్

కడప అర్బన్: చోరీకి గురైన మొబైల్ ఫోన్లను బాధితులకు తిరిగి అందజేయడంలో రాష్ట్రంలోనే తొలి స్థానంలో కడప పోలీస్‌శాఖ నిలిచిందని జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ అన్నారు. కడపలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌కు 650 మంది బాధితులను పిలిపించి శుక్రవారం వారికి సెల్‌ఫోన్లు అప్పగించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో ప్రజల మొబైల్ ఫోన్‌లు చోరీకి గురై, ఇతర రాష్ట్రాలకు చేరినా రికవరీలో రాజీ పడకుండా జిల్లా పోలీసులు తమ వంతుగా కృషి చేశారన్నారు. ప్రస్తుతం బాధితులకు అందజేసిన 650 మొబైల్ ఫోన్‌లు ఆంధ్రప్రదేశ్‌లోని జిల్లాలతో పాటు కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ, ఉత్తరప్రదేశ్, బీహార్, జార్ఖండ్ తదితర రాష్ట్రాల నుంచి రికవరీ చేయించామన్నారు. మొబైల్ ఫోన్‌లను తస్కరించే వారిపై ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. సీఈఐఆర్ (సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్) అనే పోర్టల్ సేవల ద్వారా బాధితులకు న్యాయం చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ సైబర్ విభాగం సీఐలు శ్రీధర్‌నాయుడు, మధుమల్లేశ్వర్ రెడ్డి, ఎస్ఐ జీవన్‌రెడ్డి, వారి సిబ్బందిని అభినందించి ప్రశంసా పత్రాలను అందజేశారు.

అయోమయం!


- బాబు ష్యూరిటీ ఓకే... భవిష్యత్‌కులేదు క్లారిటీ
- ఇన్‌చార్జీలకు తెలియకుండానే ఆశావహుల చేరిక
- ఎవరు ఎక్కడ పోటీ చేస్తారో తెలియని పరిస్థితి
- తెలుగుతమ్ముళ్లలో అయోమయం




సాక్షి ప్రతినిధి, కడప: గడప గడపకు ప్రభుత్వం పేరిట వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు ఇల్లిల్లు తిరిగారు. వైఎస్సార్ ఆసరా పేరిట అక్కచెల్లెమ్మలను పలకరిస్తున్నారు. దీంతోపాటు నిత్యం ఏదో ఒక కార్యక్రమం చేపడుతూ ప్రజల మధ్యనే ఉంటున్నారు. ఐదేళ్ల ప్రభుత్వ పాలన ఆధారంగా ఓట్లు వేయాలని ధైర్యంగా కోరుతున్నారు. ఇలాంటి తరుణంలో జిల్లాలోని టీడీపీలో అయోమయం నెలకొంది. ఇన్‌చార్జీలకు అసలు సీటు ఉందో లేదో తెలియదు.అయినా కొందరు ఇన్‌చార్జీకి తెలియకుండానే చంద్రబాబు సమక్షంలో చేరుతున్నారు. ఈ నేపథ్యంలో బాబు ష్యూరిటీ సరే, మా భవిష్యత్‌కు లేదు క్లారిటీ అంటూ పలువురు నేతలు మదనపడుతున్నారు.

- తెలుగుదేశంపార్టీలో జెండా మోసినోళ్ల కంటే ధనవంతులకే ప్రాధాన్యత లభిస్తోంది. ఎక్కడ తూకం ఎక్కువ ఉంటే అటువైపు అధినేత మొగ్గు చూపే పరిస్థితి కన్పిస్తోంది. ఈక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జీకి తెలియకుండానే, చంద్రబాబు సమక్షంలో ఎమ్మెల్యే టికెట్ ఆశావహులు పార్టీలో చేరుతున్నారు. ఐదేళ్లుగా ఇన్‌చార్జీగా ఉన్న నేతల కంటే ఇటీవల పార్టీలో చేరిన నాయకులు టికెట్ హామీతోనే పార్టీలో చేరినట్లు వారి అనుచరుల వద్ద చెప్పుకుంటున్నారు. మరోవైపు తెరవెనుక మంత్రాంగం నిర్వహిస్తూ వర్గ సమీకరణకు పాల్పడుతుండటంతో వారి మాటలకు మరింత బలం చేకూరుతోందని విశ్లేషకులు సైతం అభిప్రాయపడుతున్నారు.
- మాజీ ఎమ్మెల్యేలు వీరశివారెడ్డి, ద్వారకనాథరెడ్డిలు ఇటీవల టీడీపీలో చేరారు. ఇద్దరు కూడా ఆయా నియోజకవర్గ ఇన్‌చార్జీలు పుత్తా నరసింహారెడ్డి, ఆర్ రమేష్‌కుమార్‌రెడ్డి ప్రమేయం లేకుండానే అధినేత వద్ద పచ్చ కండువా కప్పుకున్నారు. తర్వాత నియోజకవర్గాల్లోకి వచ్చిన వారిద్దరు అనుచరులతో టికెట్ తమకే వస్తుందనే ధీమాను వ్యక్తం చేస్తున్నారు. ఆనక తెరవెనుక మంత్రాంగం నిర్వహిస్తూ వర్గ సమీకరణ చేస్తున్నట్లు సమాచారం. వరుసగా మూడు సార్లు ఓడిపోయిన నేతలకు టికెట్ ఇచ్చేది లేదని, ఇదివరకే నారాలోకేష్ ఒంగోలులో పార్టీ సమావేశంలో ప్రకటించారు. ఇవన్నీ బేరీజు వేసుకుంటూ తమకే టికెట్ దక్కుతుందనే ధీమాను మాజీ ఎమ్మెల్యేలు వ్యక్తం చేస్తున్నట్లు తెలిసింది. ఆ రెండు చోట్లనే కాకుండా కడప, ప్రొద్దుటూరులో ఎవరికి వారు తామే అభ్యర్థిగా ప్రచారం చేసుకుంటూ అధిష్టానం ప్రకటనతో నిమిత్తం లేకుండా పోస్టర్లు కూడా వేసుకున్నారు. రైల్వేకోడూరు, రాజంపేట, బద్వేల్‌లో 2019లో పోటీ చేసిన నేతలతో నిమిత్తం లేకుండా కొత్తవారి పట్ల మొగ్గు చూపుతున్నారు. ఈ క్రమంలో తెలుగుతమ్ముళ్ల మధ్య గందరగోళం నెలకొంది.

వైఎస్సార్‌సీపీకి అపార మద్దతు



సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సొంత జిల్లా.. వైఎస్సార్‌సీపీకి అపార ప్రజామద్దతు ఉన్న ప్రాంతం. నలుదిశలా విశేష అభివృద్ధి చోటు చేసుకుంది. మరోవైపు ఐదేళ్ల పాలనలో మీకు మంచి చేసి ఉంటే ఓటెయ్యండని వైఎస్సార్‌సీపీ ప్రజలను కోరుతోంది. దమ్ము..ధైర్యం ప్రకటిస్తున్న అధికార పార్టీని ఢీ కొనడం ఎలా అన్న సందిగ్ధత ఆయా పార్టీల ఆశావహులను వెంటాడుతోంది. కనీసం అభ్యర్థిత్వంపై క్లారిటీ ఇస్తే ప్రజల మధ్యకు వెళ్లి వ్యక్తిగతంగా ఓ అవకాశం ఇవ్వమని కోరుదామన్నా, సవాలక్ష అడ్డంకులు సృష్టిస్తున్నారని పలువురు మదనపడుతున్నారు. 'బాబు ష్యూరిటీ...భవిష్యత్ గ్యారెంటీ' పేరుతో ఇంతకాలం కార్యక్రమాలు చేశాం. ఎన్ని మాటలు చెప్పి నా ప్రజల్లో ఆశించిన స్పందన లేదు. ప్రజల భవిష్యత్ ఏమోగానీ, మా భవిష్యత్‌కు క్లారిటీ లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తుండటం గమనార్హం.



9న జాతీయ లోక్ అదాలత్

కడప అర్బన్ : జాతీయ న్యాయసేవాధికారసంస్థ, రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశానుసారం జిల్లా న్యాయసేవాధికారసంస్థ వారి ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఈనెల 9న జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నారు. మరింత సమాచారం కోసం ఫోన్ నంబర్లు: 08562–258622, 244622, ఈ– మెయిల్ అడ్రస్: డిస్ట్రిక్ట్.ఈకోర్ట్స్.జీఓవి.ఐఎన్/కడప, డీఎల్ఎస్ఏకేడీపీఅట్‌ది రేటాఫ్ జీమెయిల్ డాట్ కామ్‌లను సద్వినియోగం చేసుకోవాలనీ జిల్లా న్యాయసేవాధికారసంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. శ్రీదేవి, జిల్లా న్యాయసేవాధికారసంస్థ సెక్రటరీ, జడ్జి ఎస్. బాబా ఫకృద్దీ ఒక ప్రకటనలో తెలిపారు.

త్రుటిలో తప్పిన ప్రమాదం


దెబ్బతిన్న ట్రాక్టర్

వల్లూరు : కడప – తాడిపత్రి ప్రధాన రహదారిలో వల్లూరు విద్యుత్ సబ్ స్టేషన్ సమీపంలో శుక్రవారం సిమెంట్ ట్యాంకర్, ట్రాక్టర్ ఢీకొన్నాయి. ఎర్రగుంట్ల వైపు నుంచి చెన్నైకి వెళుతున్న ట్యాంకర్, కడప వైపు నుంచి ఎర్రగుంట్ల వైపు వెళుతున్న ట్రాక్టర్ విద్యుత్ సబ్ స్టేషన్ సమీపంలో ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ట్రాక్టర్ ఇంజిన్ ముందు భాగం దెబ్బతింది. అయితే ఈ ప్రమాదంలో రెండు వాహనాల డ్రైవర్లు సురక్షితంగా బయటపడ్డారు. కాగా ప్రమాద సమయంలో ఎలాంటి వాహనాలు తిరగక పోవడంతో పెను ప్రమాదం తప్పింది.

శ్రీ రామాలయం
గొల్లపల్లి (గ్రా), మైలవరం (మం॥), కడప జిల్లా
e-Procurement Tender
NIT No. P/COE/24/2024-69, Dt: 17.01.2024
దేవాలయ అభివృద్ధి పనుల కొరకు e-Procurement ద్వారా టెండర్లు కోరడమైనది. వివరములకు క్రింది వెబ్‌సైట్‌ను చూడగలరు.
https://tender.apeprocurement.gov.in
ఇట్లు... ధర్మకర్త

శ్రీ వీరభద్రస్వామి దేవాలయం
అల్లాడుపల్లె (గ్రా), చాపాడు (మం), కడప జిల్లా
e-Procurement Tender
NIT No. P/COE/83/2024, Dt: 22.01.2024
దేవాలయ రథం నిర్మాణము కొరకు e-Procurement ద్వారా టెండర్లు కోరడమైనది. వివరములకు క్రింది వెబ్‌సైట్‌ను చూడగలరు.
https://tender.apeprocurement.gov.in
ఇట్లు... కార్యనిర్వహణాధికారి

శ్రీ వీరాంజనేయ స్వామివారి దేవస్థానము
గండి క్షేత్రము
మారెళ్ళమడక (గ్రా), చక్రాయపేట (మం), వై.యస్.ఆర్. కడప జిల్లా. ఫోన్ నెం: 9949242438
'e' Procurement Tender మరియు టెండర్ కమ్ బహిరంగ వేలము
ఈ క్రింద తెలిపిన హక్కులకు 12 నెలల కాలము అనగా 01.03.2024 to 28.02.2025 వరకు గల లైసెన్సును ఇ-టెండరు/ సీల్డ్ టెండర్ మరియు బహిరంగ వేలము ద్వారా 14.02.2024 తేదీన ఉదయము 10.00 గంటలకు నిర్వహించబడును.

క్రమ సంఖ్య	హక్కు పేరు	డిపాజిట్ మొత్తము
1.	భక్తాదులు సమర్పించు తలనీలాలు ప్రోగుచేసుకొను హక్కు 01.03.2024 to 28.02.2025	రూ.20,00,000-00
2.	కొబ్బరి చిప్పలు ప్రోగుచేసుకొను హక్కు 01.03.2024 to 28.02.2025	రూ.2,00,000-00

హెచ్చుపాటదారుడు పాట ముగిసిన వెంటనే డిపాజిట్‌తో కలిపి సగభాగ మొత్తము అదే రోజున చెల్లించవలెను. మరిన్ని వివరములు www.apeprocurement.gov.in (లేదా) https://tender.apeprocurement.gov.in ద్వారా తెలుసుకొనవచ్చును.
కావలి క్రిష్ణ తేజ, చైర్మన్ — సం/- అలవలపాటి ముకుంద రెడ్డి, సహాయ కమీషనర్ మరియు కార్యనిర్వాహణాధికారి

Pulivendula Area Development Agency (PADA)
GOVERNMENT OF A.P
Request for Proposal (RFP)s
SELECTION OF COMMERCIAL REAL ESTATE AND FRANCHISING CONSULTANT AGENCY (S) TO IDENTIFY SUITABLE ENTITIES FOR OPERATING FOLLOWING COMMERCIAL SPACES AT CITY CENTRUM, PULIVENDULA, YSR DISTRICT
Pulivendula Area Development Agency (PADA), Government of Andhra Pradesh is inviting request for Proposal (RFP) for the above works as per the terms and conditions laid down in the RFPs. Interersted Agencies are requested to access the RFP documents at https://www.apeprocurement.gov.in/ between 03.02.2024 and 16.02.2024 and submit the proposal
For queries, Please write to: osd.pada@gmail.com, rajesh.Onteddu@apurban.in
Contact: Mr.O.Rajesh Babu, Ph: 8989096923
Sd/- Officer on Special Duty, PADA.

ఉద్యోగ ప్రకటన
శ్రీ విశ్వభారతి ఎయిడెడ్ ప్రాథమికోన్నత పాఠశాల
9వ వార్డు, కడప, వై.యస్.ఆర్.జిల్లా
గౌరవ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు (CC No.184 of 2021 in W.P.No.23918 of 2010) ఉత్తర్వుల ప్రకారం మరియు R.C.No. 551666/B3/2024 తేది. 01.02.2024 ద్వారా జిల్లా విద్యాశాఖాధికారి, వై.యస్.ఆర్. జిల్లా వారు మా పాఠశాలకు క్రింద పేర్కొనబడిన ఖాళీగా ఉన్న ఎయిడెడ్ పోస్టులు భర్తీ చేయుటకు అనుమతి ఇచ్చియున్నారు. కావున తగిన విద్యార్హతలు గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు **10.02.2024** శనివారము నాటికి కరస్పాండెంట్, శ్రీ విశ్వభారతి ఎయిడెడ్ ప్రాథమికోన్నత పాఠశాల, 9వ వార్డు, కడప, వై.యస్.ఆర్. జిల్లా వారికి చేరునట్లుగా పోస్ట్ ద్వారా గాని, నేరుగా గాని పంపవలెను. అభ్యర్థులు తమ విద్యార్హతలకు సంబంధించిన వివరములు, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో మరియు అన్ని ధ్రువపత్రముల జిరాక్స్ పత్రాలను అటెస్ట్ చేయించి పంపవలెను.

క్ర.సం	పోస్ట్	ఖాళీల సంఖ్య	రోస్టర్ పాయింట్
1	సెకండరీ గ్రేడ్ టీచర్	5	R.P.No.6 - OC, R.P.No.7 - SC R.P.No.8 - ST, R.P.No.9 - OC R.P.No.10 - BC.B

ఎంపిక విధానం:
1. డిపార్ట్‌మెంట్ నామినీచే ప్రవేశ పరీక్ష ద్వారా ఎంపిక చేయబడును.
2. వయోపరిమితి ప్రభుత్వ నిబంధనలకు లోబడి ఎంపిక చేయబడును.
3. ప్రభుత్వ నిబంధనల మేరకు విద్యార్హతలు కలిగి ఉండాలి.
4. టెట్ నందు అర్హత గల అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడును.

S.Shafi Ahmed, Correspondent
Sri Viswa Bharathi Aided UP School, 9th Ward, Kadapa

జమ్మలమడుగు నగర పంచాయతి
ఆర్.ఒ.సి.నెం. 523/ఎ1/2021, బహిరంగ వేలము ప్రకటన తేది :02.02.2024
తేది. 01.04.2024 నుండి 31.03.2025 వరకు దినకూరగాయల మార్కెట్, బస్టాండు, బండ్లమెట్ట, కబేళ గుత్తకు ఇచ్చుటకు కడప జిల్లా అసాధారణ గెజిట్ నెం. 30/2024, తేది. 01.02.2024 మేరకు
1. చెల్లించవలసిన డిపాజిట్లు మరియు దాఖలు చేయవలసిన సాల్వెన్సీ సర్టిఫికెట్స్ వివరములు

వ.నెం.	గుత్తకు ఇవ్వబడు మార్కెట్ వివరములు	సమర్పించవలసిన సాల్వెన్సీ సర్టిఫికెట్ విలువ మొత్తం	డిపాజిటు క్రింద చెల్లించవలసిన మొత్తం
1.	దినకూరగాయల మార్కెట్	4,00,000.00	8,00,000.00
2.	బస్టాండ్ గేటు	2,00,000.00	1,50,000.00
3.	బండ్లమెట్ట	2,00,000.00	2,00,000.00
4.	కబేళ	1,00,000.00	1,00,000.00

1. సాల్వెన్సీ ధ్రువపత్రము, ఆస్తి తాలూకా ధ్రువపత్రము మరియు ఇ.సి. నకలు (14 సం॥ల కాలమునకు) అటెస్టేషన్‌తో సమర్పించుటకు చివరి తేది:07.02.2024
2. వేలము పాటలో పాల్గొనదలచిన వారు డిమాండ్ డ్రాఫ్టు (డి.డి) రూపములో మాత్రమే డబ్బులు చెల్లించవలయును. నగదు రూపంలో చెల్లింపులు జరుపబడవు.
3. జమ్మలమడుగు నగర పంచాయతీ ఆవరణలో తేది: 08.02.2024 ఉదయం 11 గం॥లకు బహిరంగ వేలము నిర్వహించబడును. బహిరంగ వేలము షరతుల మేరకు వేలము పాట నిర్వహించబడును. ఇతర నిబంధనలు మరియు అదనపు సమాచారము కొరకు ఆఫీసు పనిచేయు వేళలలో రెవెన్యూ సెక్షన్ నందు విచారించి తెలుసుకొనవచ్చును.
4. వేలం పాటలో పాల్గొనువారు పురపాలక సంఘంనకు ఎటువంటి బకాయిలు ఉండరాదు. అట్టివారు పాటలో పాల్గొనుటకు అనర్హులుగా నిర్ణయించబడును.
5. సర్వీసు ట్యాక్సు రూల్స్ 1994 మేరకు గుత్తదారులు పాట ఖాయపరచిన మొత్తముపై అదనముగా 18 శాతము సర్వీసు ట్యాక్సు చెల్లించవలెను.
6. వేలము ఖాయము పరచిన 7 రోజుల లోపు గుత్తదారు తన సొంత ఖర్చులతో (స్టాంపు డ్యూటీ రుసుము మరియు రిజిస్ట్రేషన్ రుసుముతో సహా) సబ్‌రిజిస్ట్రార్ వారు కార్యాలయంలో విచారించి సరి అయిన విలువగల స్టాంపు పైన కమిషనరువారు నిర్ణయించిన రీతిన అగ్రిమెంట్ వ్రాసి ఇచ్చి రిజిష్టరు చేయించవలసియుండును.
7. సదరు వేలం పాటలో తృప్తికరమైన పాటరాని యెడల ప్రభుత్వ అనుమతికి లోబడి రద్దుచేయుటకుగాని, నిరాకరించుటకుగాని కౌన్సిల్‌వారికి అధికారం కలదు.
8. వేలంపాటలో పాల్గొనదలచిన వారు తప్పనిసరిగా మున్సిపల్ కమిషనర్ లేదా మండల రెవెన్యూ అధికారిచే జారీ చేయబడిన సాల్వెన్సీ సర్టిఫికెట్ మాత్రమే అనుమతించబడును.
9. సదరు సాల్వెన్సీ సర్టిఫికెట్ జమ్మలమడుగు నగర పంచాయతి పరిధిలో కానీ, జమ్మలమడుగు మండల పరిధిలో కానీ గల ఆస్తులకు సంబంధించినవి మాత్రమే పరిగణలోనికి తీసుకొనబడును.
సం/– మున్సిపల్ కమిషనర్, జమ్మలమడుగు నగర పంచాయతి

అనుమానం పెను భూతమై..

- భర్తపై కాగే నూనె పోసిన మహిళ
- ఆపై కూతురితో బలవంతంగా నిద్రమాత్రలు మింగించి.. తానూ ఆత్మహత్యకు యత్నం




కాలిన గాయాలతో రిమ్స్‌లో చికిత్స పొందుతున్న మహేష్, అపస్మారక స్థితిలో రిమ్స్‌లో చికిత్స పొందుతున్న కుమార్తె లక్ష్మీచందన, భార్య జ్యోతి (29)

కడప అర్బన్ : కాపురంలో కలహాలు ఓ కుటుంబంలోని భర్త, కుమార్తె, భార్య ప్రాణాలమీదికి తీసుకొచ్చాయి. ఈ సంఘటన కడప నగరం టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో బెల్లంమండీవీధిలో చోటుచేసుకుంది. వివరాలు ఇలా.. శుక్రవారం తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో ఓ గదిలో నిద్రిస్తున్న తన భర్త మహేష్(37)పై భార్య జ్యోతి(29) తాను కాచిన నూనెను అమాంతంగా పోసేసింది. దీంతో అతను తీవ్రగాయాల పాలయ్యాడు. తరువాత ఆ గది తలుపును మూసేసి, తన కుమార్తె లక్ష్మీచందన(14)కు నిద్ర మాత్రలను ఇచ్చి బలవంతంగా మింగించేసింది. తాను కూడా మరికొన్ని నిద్రమాత్రలు మింగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. చుట్టుపక్కల వాళ్లు గమనించి తల్లీ కుమార్తెను కడప రిమ్స్‌కు తరలించారు. ఆ సమయంలో అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయారు. శుక్రవారం ఉదయం 7 గంటలకు అపస్మారక స్థితిలో నుంచి మెలకువ వచ్చిన తరువాత తన పెద్ద కుమారుడు భరత్(12), చిన్నకుమారుడు శ్రీనివాసులు (10) తన దగ్గర ఉండటంతో వెంటనే తన భర్తపై కాచిన నూనె పోసినట్లుగా గుర్తుకు వచ్చింది. వెంటనే బంధువులకు, పెద్ద కుమారుడికి ఇంటి తాళం ఇచ్చి పంపించింది. వారు వెళ్లి చూసేసరికి మహేష్ శరీరమంతా కాలిపోయి ఉండటంతో వెంటనే 108 అంబులెన్స్‌లో రిమ్స్‌కు తీసుకుని వచ్చారు. ప్రస్తుతం ముగ్గురు రిమ్స్ ఐపీ విభాగంలో చికిత్స పొందుతున్నారు. మహేష్, జ్యోతికి వివాహమై 15 సంవత్సరాలైంది. వీరికి ముగ్గురు సంతానం. సెలూన్ షాపు నిర్వహిస్తూ మహేష్ జీవనం సాగిస్తున్నాడు. తన భర్త మరో మహిళతో వివాహేతర సంబంధం కలిగి ఉన్నాడనే అనుమానంతో భార్య జ్యోతి ఈ చర్యకు పాల్పడిందని ప్రాథమిక సమాచారం. మహేష్ తల్లి, కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు కడప టూటౌన్ ఎస్ఐ సంజీవరాయుడు తెలిపారు.

ఆర్మీ జవాన్ల రుణం తీర్చుకోలేనిది

ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి

ప్రొద్దుటూరు క్రైం : ఎన్ని జన్మలెత్తినా ఆర్మీ జవాన్‌ల రుణం తీర్చుకోలేమని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి తెలిపారు. స్థానిక హౌసింగ్‌బోర్డు కాలనీలోని టీఎస్ఆర్ కల్యాణ మండపంలో శనివారం మాజీ సైనికుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ సరిహద్దులో ఆర్మీ జవాన్లు ఉన్నారనే ధైర్యంతో మనం మన కుటుంబ సభ్యులతో సంతోషంగా ఉండగలుగుతున్నామని చెప్పారు. భారతమాతకు ఎంతో ఇష్టమైన వారు జవాన్‌లేనని, ప్రతి భారతీయుడు గౌరవంగా సెల్యూట్ చేసేది ఆర్మీ వాళ్లకే అని అన్నారు.

మాజీ సైనికుల కమ్యూనిటీ హాల్ కోసం 10 సెంట్ల సొంత స్థలం

మాజీ సైనికులు సమావేశాలు జరుపుకునేందుకు కార్యాలయం, కార్గిల్ దివస్, రిపబ్లిక్‌డే, స్వాతంత్ర్యదినోత్సవం తదితర కార్యక్రమాలను నిర్వహించుకునేందుకు కమ్యూనిటీ హాల్ అవసరమని, ఇందుకు స్థలం ఇవ్వాలని సంక్షేమ సంఘం అధ్యక్షుడు నేట్ల బాలవీరారెడ్డితో పాటు సభ్యులు, మాజీ సైనికులు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డిని కోరారు. అలాగే అమర వీరులకు స్థూపం ఏర్పాటు చేయాలని అడిగారు. వారి అభ్యర్థనను విన్న ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి అంగీకరించి 10 సెంట్ల సొంత స్థలం ఇస్తానని సభాముఖంగా ప్రకటించారు. కొర్రపాడు రోడ్డులోని టీవీఆర్ పెట్రోల్ బంక్ వద్ద ఉన్న రింగ్‌రోడ్డు సర్కిల్‌లో అమర వీరుల స్మారక స్థూపాన్ని కూడా ఏర్పాటు చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు డివిజన్ మాజీ సైనికుల సంక్షేమ సంఘం వైస్ ప్రెసిడెంట్ ఏపీ పీరయ్య, సెక్రటరి పి.శంకర్‌రెడ్డి, ట్రెజరర్ కె.సాంబశివారెడ్డి, జాయింట్ సెక్రటరి జి. రమేష్‌బాబు, సలహాదారులు పి.నెల్సన్, వీఓసీ ఎల్లయ్య, సభ్యులు, మాజీ సైనికులు, వీర నారీమణులు పాల్గొన్నారు.

భారీగా అక్రమ మద్యం స్వాధీనం


అక్రమ మద్యం బాటిళ్లను చూపుతున్న సీఐ చాంద్‌బాషా, సిబ్బంది

వేంపల్లె : మండలంలోని తాళ్లపల్లె గ్రామంలో భారీగా అక్రమ మద్యం స్వాధీనం చేసుకున్నట్లు వేంపల్లె సీఐ చాంద్‌బాషా వెల్లడించారు. ఆయన కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. తాళ్లపల్లె గ్రామానికి చెందిన పగిడిపిల్లె బాబావలీ గ్రామంలో చికెన్ అంగడి నిర్వహిస్తూ అధిక డబ్బులు సంపాదించేందుకు అక్రమంగా మద్యం బాటిళ్లను అధిక ధరలకు విక్రయించేవాడు. వేంపల్లె పట్టణంలోని ప్రభుత్వ మద్యం దుకాణాల నుంచి ప్రతి దఫా రెండు, మూడు బాటిళ్ల చొప్పున ఎమ్మార్పీ ధరకు కొనుగోలు చేసి రూ.30ల నుంచి రూ.50లకు అధికంగా చుట్టు పక్కల వారికి విక్రయిస్తున్నాడు. ఈమేరకు అందిన సమాచారంతో తనిఖీ చేసి అతని వద్ద నుంచి 126 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం అరెస్టు చేసి కోర్టుకు హాజరుపరిచారు. ఎస్ఐ తిరుపాల్ నాయక్, ఏఎస్ఐ శ్రీనివాసమూర్తి, సిబ్బంది పాల్గొన్నారు.

పోలీసులపై రాళ్లు రువ్విన దొంగలు

- పందులు తరలిస్తున్న వాహనం స్వాధీనం
- పరారీలో దొంగలు

ముద్దనూరు : పందులు దొంగతనం చేస్తుండగా అడ్డుకుని వారిని పట్టుకునేందుకు ప్రయత్నించిన పోలీసులపై దొంగలు రాళ్లు రువ్వి పరారయ్యారు. శుక్రవారం తెల్లవారుజామున జరిగిన ఈ సంఘటన వివరాలు విశ్వసనీయ సమాచారం మేరకు.. స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల సమీపంలో సుమారు 10మంది దొంగలు పందులను దొంగిలించేందుకు ఓ వాహనంతో ఉన్నారు. అదేసమయంలో గస్తీ తిరుగుతున్న ఇరువురు పోలీసులు వారిని నిలదీసి వాహనాన్ని పోలీసు స్టేషన్‌కు తీసుకెళ్లేందుకు ప్రయత్నించారు. ఇంతలో దొంగలు వాహనాన్ని వేగంగా జమ్మలమడుగు రహదారిలోకి మళ్లించారు. పోలీసులు వెంటాడి వాహనం దగ్గరకు చేరుకునే సమయంలో దొంగలు పోలీసులపై రాళ్లతో దాడి చేశారు. దీంతో వారు వెనుతిరిగారు. తిరిగి మరికొంతమంది సిబ్బందితో పోలీసులు వాహనాన్ని వెంబడించారు. సిబ్బంది కొండాపురం పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసుల కదలికలను గమనించిన దొంగలు వెంటనే రూటు మార్చి తిరిగి ముద్దనూరు వైపు వేగంగా బయలుదేరారు. ఇంతలో ముద్దనూరు పోలీసులు ఆ వాహనానికి ఎదురుగా వెళ్లారు. వేగాన్ని అదుపు చేసుకోలేక దొంగల వాహనం మంగపట్నం సమీపంలో బోల్తా పడింది. పోలీసులు అక్కడికి చేరుకునే లోపు దొంగలు పరారయ్యారు. పోలీసులు పందులను, వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. వాహనం కర్ణాటక రిజిస్ట్రేషన్‌తో ఉండడంతో దొంగలు కర్ణాటక లేదా అనంతపురం వారై ఉంటారని భావిస్తున్నారు.



సొంతింటి కల నెరవేరింది



మేము వ్యవసాయ కూలికి వెళుతూ జీవనం సాగిస్తున్నాము. కనీసం ఇల్లు కట్టుకునేందుకు స్థలం కూడా కొనలేని పరిస్థితి. బాడుగ ఇంట్లో ఉన్నాము. గతం ప్రభుత్వంలో చాలా సార్లు ఇంటి స్థలం కోసం అర్జీలు పెట్టుకున్నాను. జన్మభూమి కమిటీ వారు నాకు ఇల్లు మంజూరు చేయలేదు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలన వచ్చిన తరువాత ఆఫీసుల చుట్టూ తిరగకుండానే నాకు ఇంటి స్థలంతో పాటు, ఇల్లు కూడా మంజూరైంది. ఇప్పుడు నేను వంతాటిపల్లిలోని జగనన్న కాలనీలో ఇల్లు నిర్మించుకుంటున్నాను. జగన్ పుణ్యమా అని నాకు సొంతింటి కల నెరవేరింది. – షేక్ వాహిదా, వంతాటిపల్లి, సిద్దవటం మండలం

సీబీఎస్ఈతో నాలెడ్జ్ పెరుగుతుంది



ప్రభుత్వ పాఠశాలల్లో సీబీఎస్ఈ సిలబస్ ప్రవేశ పెట్టడంతో విద్యార్థుల్లో మంచి నాలెడ్జ్ పెరుగుతుంది. ముఖ్యంగా ఐఎఫ్‌బీ ప్యానెల్ ద్వారా విద్యార్థులకు ఎలాంటి కంటెంట్ అయినా విజువల్ రూపంలో చూపించవచ్చు. పర్వతాలు, నదులు, కొండల గురించి సులభంగా వివరించొచ్చు. ఈ ప్యానెల్స్ ద్వారా గూగుల్, యూ ట్యూబ్‌లో ఉండే కంటెంట్ వీడియోలు చూపిస్తే విద్యార్థులకు బాగా అర్థం అవుతుంది. ముఖ్యంగా బైజూస్ కంటెంట్ విద్యార్థులకు మరింత ఉపయోగపడుతుంది. నాడు–నేడు ద్వారా ఈ వసతులన్నీ మెరుగుపడ్డాయి. వాటిని ఉపయోగించడం వలన టీచింగ్ సులభంగా ఉండటంతో పాటు విద్యార్థులు మంచి ఫలితాలు సాధిస్తున్నారు. – ఎంసీవీఎస్ రాజు, సోషల్ అసిస్టెంట్, జెడ్పీ బాయ్స్ హైస్కూల్, కమలాపురం

శాంతి భద్రతల పరిరక్షణకు కృషి

– జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్)గా బాధ్యతలు చేపట్టిన లోసారి సుధాకర్



కడప అర్బన్ : వైఎస్ఆర్ జిల్లా అదనపు ఎస్పీగా లోసారి సుధాకర్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. కడపలోని జిల్లా పోలీసు కార్యాలయంలో బాధ్యతలను చేపట్టిన అనంతరం ఆయన జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. లోసారి సుధాకర్ 1995 బ్యాచ్‌లో ఎస్ఐగా ఎంపికై జిల్లాలోని బ్రహ్మంగారిమఠం, కమలాపురం, ముద్దనూరు, చింతకొమ్మదిన్నె, ఖాజీపేట పోలీస్‌స్టేషన్‌లలో విధులు నిర్వహించారు. సీఐగా పదోన్నతి పొందిన అనంతరం లక్కిరెడ్డిపల్లె, కడప మహిళా పోలీస్ స్టేషన్‌లలో అలగే డీఎస్పీగా ఎస్బీ, ఎస్టీసెల్, ప్రొద్దుటూరు, ఏసీబీ, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌లలో పనిచేశారు. అదనపు ఎస్పీగా పదోన్నతి పొందిన తరువాత చిత్తూరు జిల్లా అదనపు ఎస్పీగా పనిచేశారు. తరువాత డీజీపీ కార్యాలయంలో వెయిటింగ్‌లో ఉండగా ఆయనను జిల్లా అదనపు ఎస్పీగా నియమించారు. విధుల్లో చేరిన ఆయన విలేకరులతో మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణలో తన వంతు కృషి చేస్తానన్నారు.

సోషల్ మీడియాలో అసత్య వార్తలు తగదు


మాట్లాడుతున్న కడప డీఎస్పీ ఎం.డి షరీఫ్

కడప అర్బన్ : దేశ రక్షణ శాఖకు సంబంధించిన సామగ్రిని చెన్నైకి తరలిస్తున్న నేపథ్యంలో పోలీసు, ఆర్మీకి చెందిన ఉన్నతాధికారులు, సిబ్బంది ఎస్కార్ట్‌గా విధులు నిర్వర్తిస్తున్న క్రమంలో రూ. వేల కోట్లు నగదు తరలిస్తున్నారంటూ సోషల్ మీడియాలో అసత్య వార్తలు ప్రచారం చేయడం తగదని కడప డీఎస్పీ ఎం.డి షరీఫ్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన తన కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దేశ రక్షణకు సంబంధించి సామగ్రి తరలించే సమయంలో పక్కా ప్రణాళితో భద్రతా ఏర్పాట్లు ఉంటాయన్నారు. సామగ్రి వెళ్తున్న రూట్‌లో ఎలాంటి అవాంతరాలు లేకుండా చూడాలన్న జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ ఆదేశాలు, రక్షణశాఖ విజ్ఞప్తి మేరకు ఆర్మీ అధికారుల ఎస్కార్ట్‌తో పాటు పోలీస్ ఎస్కార్ట్ ఇచ్చామన్నారు. వాస్తవాలు ఇలా ఉంటే సోషల్ మీడియా వేదికగా అసత్యాలు, అభూతకల్పనలు ప్రచారం చేయడాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నామన్నారు. దుష్ప్రచారం చేసిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

దొంగతనం కేసులో నిందితుడికి రెండేళ్ల జైలు శిక్ష


నిందితుడు బుక్కే సతీష్‌నాయక్ (ఫైల్)

కడప అర్బన్ : దొంగతనం కేసులో నిందితుడికి కోర్టు రెండేళ్ల జైలు శిక్ష విధించింది. వివరాలు ఇలా.. కడప రిమ్స్ రిమ్స్ పీఎస్ పరిధిలో తిలక్ నగర్‌లో గంగమ్మగుడిలో దొంగతనం చేసిన కేసులో అశోక్‌నగర్‌కు చెందిన బుక్కే సతీష్‌నాయక్‌పై క్రైం నంబర్ 245/2021లో కేసు నమోదైంది. నిందితుడిని అరెస్టు చేసి అప్పట్లో రిమాండ్‌కు తరలించారు. ఈ కేసుపై కడపలోని జిల్లా కోర్టు ఆవరణంలో ఉన్న జేఎఫ్‌సీఎస్ మొబైల్ కోర్టులో విచారణ జరిగింది. నేరం రుజువు కావడంతో నిందితుడు బుక్కే సతీష్‌నాయక్‌కు మెజిస్ట్రేట్ హేమస్రవంతి జానకీరామ్ శుక్రవారం రెండేళ్లపాటు జైలు శిక్షతో పాటు, రూ. 10,000 జరిమానా విధించారు. అప్పటి ఎస్ఐ మోహన్ కేసు నమోదు చేసి చార్జిషీటు వేశారు. ప్రస్తుతం సీఐ కె. రామచంద్ర, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఏ. పద్మావతి, కోర్టు హెడ్ కానిస్టేబుల్ ఎస్ఎండీ గౌస్, కానిస్టేబుళ్లు యు.వి రమణ శిక్షపడేలా కృషి చేశారు.

కాగితాలతో పనిలేకుండానే రుణ సదుపాయం


డీజీటీ టెక్నాలజీ, బ్యాంకు ప్రతినిధులు

కడప అగ్రికల్చర్ : పాడి రైతులు ఇక మీదట ఎలాంటి కాగితాలతో పనిలేకుండా ఈ – యాప్ ద్వారా సులభంగా డీసీసీ బ్యాంకులో రుణం పొందవచ్చని డీసీసీ బ్యాంకు సీఈఓ కందుల రాజేంద్రకుమార్ తెలిపారు. కడప డీసీసీ బ్యాంకు, డీజీటీ టెక్నాలజీ సంస్థ మధ్య శుక్రవారం ఈమేరకు ఒప్పందం కుదిరింది. డీసీసీ బ్యాంకు సీఈఓ, జీఎం రాజామణి, డీజీఎంలు ప్రతాప్‌రెడ్డి, బాలిరెడ్డి బ్యాంకు తరఫున, డీజీటీ టెక్నాలజీ నుంచి ముఖేష్ రంజన్, చీఫ్ బిజినెస్ ఆఫీసర్, టీమ్ చర్చలలో పాల్గొన్నారు. డీసీసీ బ్యాంకు సీఈఓ మాట్లాడుతూ ఇప్పటి వరకు జనగన్న పాల వెల్లువ స్కీం ద్వారా అమూల్ కంపెనీకి పాలు సరఫరా చేస్తున్న పాడి రైతులకు కడప డీసీసీ బ్యాంకు రుణాలు మంజూరు చేస్తూ వచ్చిందన్నారు. ఈ సంవత్సరం ఇప్పటి వరకు వైఎస్సార్ జిల్లాలో 1082 మంది రైతులకు రూ. 11 కోట్లు రుణాలను ఇచ్చిందన్నారు. ఇంతకు ముందు పాడి రైతులు అప్లికేషన్ పెట్టడం, పలు కాగితాల కోసం పలుచోట్లకు వెళ్లాల్సి వచ్చేదన్నారు. ఇక నుంచి డీజీటీ యాప్ ద్వారా రైతు దరఖాస్తు చేసుకుంటే బ్యాంకు సిబ్బంది వెంటనే రుణం మంజూరు చేస్తారన్నారు.

5న తలనీలాల సేకరణకు వేలం


గోపవరం : గోపవరం మండలంలోని మల్లెంకొండేశ్వరస్వామి ఆలయం, బద్వేలు మండలంలోని లంకమల రామలింగేశ్వరస్వామి ఆలయాల్లో తలనీలాల సేకరణ కోసం ఈ నెల 5వ తేదీన వేలంపాట నిర్వహించనున్నట్లు కార్యనిర్వహణాధికారి సి.శివయ్య ఒక ప్రకటనలో తెలిపారు. 5వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు మల్లెంకొండేశ్వరస్వామి ఆలయానికి సంబంధించి, సాయంత్రం 3 గంటలకు లంకమల రామలింగేశ్వరస్వామి ఆలయానికి సంబంధించి శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవెంకటేశ్వరస్వామి దేవస్థానంలోని బద్వేలు దేవదాయశాఖ కార్యాలయంలో బహిరంగ వేలం నిర్వహిస్తామన్నారు. వివరాలకు దేవదాయశాఖ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

పోలేరమ్మ గుడిలో చోరీ


దొంగలు హుండీని పగులగొట్టిన దృశ్యం

బ్రహ్మంగారిమఠం : ప్రముఖ పుణ్యక్షేత్రం పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం అనుబంధంలో ఉన్న పోలేరమ్మ గుడిలో గురువారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు హుండీని పగలకొట్టి దోచుకెళ్లారు. దేవస్థానం మేనేజర్ ఈశ్వరాచారి కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. నూతనంగా పోలేరమ్మగుడి నిర్మాణం అనంతరం అమ్మవారిని ప్రతిష్టించారు. గత ఏడాది డిసెంబర్‌లో ప్రతిష్ట చేసినప్పటి నుంచి హుండీని అక్కడే ఉంచారు. ప్రతి రోజు రాత్రి పూజారులు ఇంటికి వెళతారు. చుట్టు ప్రహరీ మాత్రం ఉంది. శుక్రవారం తెల్లవారుజామున పూజారి అక్కడికి చేరుకోగానే హుండీని పగులగొట్టి అందులో ఉన్న కానుకలను దొంగిలించినట్లు గుర్తించారు. వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ఉత్సాహంగా జిల్లా స్థాయి హాకీ ఎంపికలు


వైఎస్సార్ జిల్లా హాకీ జూనియర్స్ బాలుర జట్టు

పులివెందుల టౌన్ : కడప నగరంలోని డాక్టర్ వైఎస్సార్ స్పోర్ట్స్ స్కూలులో గతనెల 31 తేదీన హాకీ కడప జిల్లా జూనియర్స్ బాలుర, బాలికల జట్లు ఎంపికలు జరిగాయి. ఈ ఎంపికలకు 25మంది బాలికలు, 49మంది బాలురు హాజరయ్యారు. ప్రతిభ కనబరిచిన 25మంది బాలురకు శుక్రవారం పులివెందులలోని వైఎస్సార్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో కోచింగ్ క్యాంప్ నిర్వహించారు. వీరు ఈనెల 10వ తేదీ నుంచి 12వ తేదీ వరకు హాకీ ఏపీ మెన్ సబ్ జూనియర్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొంటారు. అలాగే బాలికల జిల్లా జట్టు ఈనెల 9వ తేదీనుంచి 11వ తేదీవరకు హాకీ ఏపీ ఉమెన్స్ జూనియర్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొంటుందని జిల్లా సెక్రటరీ శేఖర్ తెలిపారు. ఈ ఎంపికలలో అసోసియేషన్ చైర్మన్ శ్రీనివాసులు, శాప్ కోచ్ రమేష్‌బాబు, సీనియర్ పీఈటీలు సునీల్, ప్రభాకర్, విక్టర్, సీనియర్ కోచ్‌లు ఖాదర్, అనిల్, శౌరి తదితరులు పాల్గొన్నారు.

ఉరేసుకుని యువకుడి ఆత్మహత్య

కడప అర్బన్ : కడప నగరం చిన్నచౌక్ పోలీస్‌స్టేషన్ పరిధి ఎన్జీఓ కాలనీలో తాను డిస్ట్రిబ్యూటర్‌గా పనిచేస్తున్న ఓ వాటర్ ప్యూరిఫైడ్ సంస్థ కార్యాలయంలోనే పామిడి బాలసుబ్బరాయుడు (29) అనే వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దువ్వూరు మండలం మదిరేపల్లి గ్రామానికి చెందిన పామిడి బాలసుబ్బరాయుడుకు, ఖాజీపేట మండలం కొత్తపేటకు చెందిన గాయత్రితో మూడు సంవత్సరాల క్రితం వివాహమైంది. వీరికి ఏడాది కుమారుడు ఉన్నాడు. తన భార్య, కుమారుడు, కుటుంబ సభ్యులతో కడపలోని ముత్తరాసపల్లిలో నివాసం ఉంటూ ఎన్జీఓ కాలనీలో ప్యూరిఫైడ్ వాటర్ సంస్థ కార్యాలయంలో డిస్ట్రిబ్యూటర్‌గా పనిచేస్తున్నాడు. ఈ నేపథ్యంలో బుధవారం రాత్రి పొద్దుపోయినా ఇంటికి రాలేదు. మరుసటి రోజు భార్య, స్థానికులు కార్యాలయం వద్దకు వెళ్లి చూడగా అప్పటికే ఫ్యాన్‌కు ఉరేసుకుని చనిపోయాడు. మృతదేహాన్ని కిందకు దించి భార్య పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఇటీవల తన భర్త కారులో వెళుతుండగా జేఎంజే కళాశాల వద్ద ఆర్టీసీ బస్సు ఢీకొందని, ఈ ప్రమాదంలో ఎలాంటి గాయాలు తగలనప్పటికీ, ఆ రోడ్డు ప్రమాదాన్నే తలచుకుని తరచూ బాధపడేవాడని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు. మానసిక వేదనకు గురై తాను ఆత్మహత్యకు పాల్పడుతున్నట్లు సూసైడ్ నోట్ రాసుకున్నట్లు ప్రాథమిక సమాచారం. ఈ మేరకు మృతదేహానికి శుక్రవారం రిమ్స్ మార్చురీలో పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చిన్నచౌక్ పోలీసులు తెలిపారు.

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION
■ చదువు మధ్యలో ఆపేసిన లేదా ఫెయిల్ అయిన వారికి 10th, ఇంటర్, డిప్లొమా, డిగ్రీ, PG, MCA, BCA, MBA, M.Tech, B.Tech పాసయ్యే ఛాన్స్ కలదు. నరేష్ అకాడమి, కడప. 7569470028
■ One Sitting Degree, PG, B.Tech, M.Tech, MBA, MCA, B.Sc Nursing, ANM, GNM, Pharmacy. Contact: 81435 83986

ఉచిత శిక్షణ మరియు ఉపాధి అవకాశాలు
■ ఉచిత శిక్షణ మరియు ఉపాధి అవకాశాలు గ్రామీణ నిరుద్యోగ యువతీ యువకులకు నాలుగు నెలల కాల వ్యవధిలో కంప్యూటర్ హార్డ్‌వేర్, ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ కోర్సులలో ఉచిత శిక్షణ, భోజన వసతి సదుపాయం, కేంద్ర ప్రభుత్వంచే గుర్తించబడిన సర్టిఫికెట్, అర్హతను బట్టి ఉపాధి అవకాశాలు కల్పించబడును. Nihar Skill Education, Kadapa. Ph: 9063082227, 9966448807
■ ఉచిత శిక్షణ మరియు ఉపాధి అవకాశాలు నిరుద్యోగ యువతీ యువకులకు నాలుగు నెలల కాల వ్యవధిలో సోలార్ పీవి ఇన్‌స్టాలర్ సూర్యమిత్ర, సోషల్ మీడియా ఎగ్జిక్యూటివ్, ఫ్రంట్ ఆఫీస్ అసోసియేట్, అసిస్టెంట్ బ్యూటీ థెరపిస్, ప్రొడక్షన్ మెషిన్ ఆపరేటర్, రిటైల్ సేల్స్ అసోసియేట్, జనరల్ డ్యూటీ అసిస్టెంట్, లైట్ మోటార్ వెహికల్ డ్రైవర్, జూనియర్ సాఫ్ట్‌వేర్ డెవలపర్ కోర్సులలో ఉచిత శిక్షణ, భోజన వసతి సదుపాయం, కేంద్ర ప్రభుత్వంచే గుర్తించబడిన సర్టిఫికెట్, అర్హతను బట్టి ఉపాధి అవకాశాలు కల్పించబడును. Nihar Skill Education, Kadapa. Ph: 9063082227, 9966448807

REAL ESTATE
■ ఎర్రచందనము 2సం॥ మొక్కలతో కనిగిరిలో 5 సెంట్ల భూమి 20 మొక్కలు కలిపి రూ.2 లక్షలు/ 11సెంట్ల భూమి 50 మొక్కలు కలిపి రూ.8 లక్షల 50 వేలు. సులభ వాయిదా పద్ధతి కలదు. మండలాల వారిగా మేనేజర్స్ కావలెను. వెంటనే సంప్ర॥ ✆ 73969 29808

FOR RENT
■ కడప నగరం రామాంజనేయపురంలోని రాజంపేట మెయిన్ రోడుకు సమీపంలో 3200 చ॥అ॥ గల గోడౌన్ అన్ని సదుపాయాలతో, భద్రతతో బాడుగకు ఇవ్వబడును. ఫోన్: 8639033983, 9248940567

SERVICES
బంగారం కొనబడును
■ మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ ఫైనాన్స్‌లో తాకట్టులో ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్/ షిఫ్టింగ్ (రిటైర్డ్ పోలీస్ డిపార్ట్‌మెంట్) గోల్డ్ ట్రేడింగ్ కం. ఫోన్: 79821 14647

BUSINESS OFFER
■ కంపెనీ అన్ని రకాల బిజినెస్ ల్యాప్ ప్రాజెక్ట్‌ను అందిస్తుంది.వ్యక్తిగత,విద్య,టేకోవర్ అగ్రికల్చర్ ఏజెంట్‌కావలెను.DMA Welcome, Salary + కమీషన్ ఆఫీసు, ఖర్చులు. ✆ 9773917835.

WANTED
■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారానికి 3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. సంప్ర. 9573633520, 9059633520.
■ ఇండియన్ ఆయిల్ పెట్రోలు పంప్ నందు పనిచేయుటకు పంపు బాయ్స్ కావలెను. జీతం: 12,500 న్యూ ఆర్.టి.సి. బస్టాండ్ దగ్గర, కడప సెల్: 9705826592
■ గణితం టీచర్, వార్డన్, క్లర్క్‌కమ్ కంప్యూటర్ ఆపరేటర్, వంటమనిషి, ఆయా, వాచ్‌మెన్‌లు కావలెను. విద్యార్హత ఆసక్తిగలవారు సెల్: 9966006758
■ Paytm కంపెనీలో పనిచేయుటకు కావలెను. Q: 10th Above జీతం+ ఇన్సెంటివ్స్ కలవు. అన్నమయ్య: సెల్: 9704074090, 9182538522, కడప: సెల్: 7995788504
■ కన్సల్టెన్సీ కాదు.VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు ఆయా, నర్సులు, వంట చేయువారు, RMP & డాక్టర్స్ కావలెను. జీ : 15000 -40000, ఫ్రీ రూమ్+భోజనం. Hyd. 7993583999
■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి+ భోజనం. జీ: 18K. ఫోన్: 9160900024/9840400073.

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని విశీతంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సాక్షి క్లాసిఫైడ్స్ కొరకు సంప్రదించండి
9705907418
9705944423
9010223797
9010072409